పద్మావతిలో సందడిగా 'ఉగాది' వేడుకలు

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాలలో సోమవారం ముందస్తు ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా కళాశాల విద్యార్థినులు ఉగాది పచ్చడితో పాటు పలు రకాల పిండి వంటలు చేసి, ఉగాది పండుగను కుటుంబ వాతావరణంలో జరుపుకున్నారు. అనంతరం కళాశాల డైరక్టర్, సిహెచ్.దురా ప్రసాద్ మాట్లాడుతూ ఈ ఏడాది ప్రపంచ వ్యాప్తంగా వున్న తెలుగువారికి శుభం జరగాలన్నారు. ఈ వేడుకల్లో అధ్యాపకులు, గౌరీ శంకర్ పంచాంగ శ్రవణం చేశారు. విద్యార్థులు ఉగాది కవితలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, రమణమూర్తి, అకడమిక్ ఇంఛార్జ్, ముకల్ల శ్రీనివాసరావు, బాలమురళీ వున్నారు.

రాష్ట్రానికి కేంద్రం తీవ్ర అన్యాయం చేసింది

కిడ్నీ వ్యాధి పట్ల కేంద్రం ఎందుకు స్పందించడం లేదు

నటుడు, దర్శక, నిర్మాత ఆర్.నారాయణమూర్తి

విశాలాంధ్ర - పలాస : విశాఖ ఉక్కు పరిశ్రమ నెలకొల్పేందుకు 32 మంది యువకులు ప్రాణ త్యాగం, ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఉక్కు పరిశ్రమను ఏలా ప్రైవేటీకరణ చేస్తారని సినీనటుడు, దర్శకుడు, నిర్మాత ఆర్ నారాయణమూర్తి ప్రశ్నించారు.సోమవారం కాశీబుగ్గ ప్రైవేటు కళ్యాణ మండపంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమకు కావాల్సిన ఇనుప ఖనిజం ముడి సరుకు చత్తిష్ ఘడ్ రాష్ట్రం నుంచి సరఫరా చేసేందుకు ఒప్పందం చేసుకున్నప్పటికీ జపాన్ దేశానికి ఎగుమతి చేస్తూ దేశ సంపదను కొల్లగొడుతున్నారని ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పిన బిజేపి పదేళ్ళు అధికారంలో ఉన్న ఎందుకు ప్రత్యేక హోదా ప్రకటించడం లేదని ప్రశ్నించారు. శ్రీ కృష్ణ కమిటీ ఉత్తరాంధ్రతో పాటు అనంత పురం ప్రాంతాలు అభివృద్ధికి దూరంగా ఉన్నాయని, ఆయా ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని సూచించిన బిజేపి ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి గత పదేళ్లుగా బిజేపి ప్రభుత్వం రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధులను కేటాహించకుండా రాష్టానికి తీరని అన్యాయం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్దాన ప్రాంతంలో కిడ్నీ వ్యాధితో ఎంతో మంది మృత్యువాత పడుతున్న కేంద్ర ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. కిడ్నీ వ్యాధి నిర్మూలనకు, రోగుల బాగోగులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కిడ్ని వ్యాధిపై గత ప్రభుత్వాల హయంలో దివంగత నేత ఎర్రంనాయుడు, కిల్లి కృపారాణి. నరేష్ కుమార్ ఆగర్వాల వంటి వారు దృష్టి సారించడంతో అప్పటిలో వీటిపై అధ్యయనం ప్రారంభమైందని, దీనిపై పవన్ కళ్యాణ్ పోరాటం చేశారన్నారు. వాస్తవానికి వ్యాధి రావడానికి మూలాలు కనుగొనడం ముఖ్యమన్నారు. గాలి, తాగునీరు, ఆహారం ఎంతో ముఖ్యమని, ఇక్కడ జీడి, కొబ్బరి పంటలకు పురుగు మందులు పిచికారీ చేయడం ద్వారా భూగర్భ జలాలు కలుషితం అయిపోయాయని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి జగన్ పాదయాత్ర సమయంలో ఈ ప్రాంత కిడ్ని వ్యాధిగ్రస్తులతో ముఖాముఖి నిర్వహించి కిడ్నిరీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేసి, శుద్ధజలాలు అందిస్తామని ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నారన్నారు. రూ. 700 కోట్లు వ్యయంతో సుజల ప్రవంతి, రూ. 50 కోట్లు వ్యయంతో కిడ్నీ పరిశోధన కేంద్రం, 200 పడకల ఆసుపత్రి నిర్మాణం వెనుక మంత్రి అప్పలరాజు కృషి ఎంతో ఉందని వారికి సెల్యూట్ చేయక తప్పదన్నారు. జగన్ ప్రభుత్వం విద్య వైద్యానికి పెద్దపీట వేస్తూ, నాణ్యమైన విద్య, వైద్యం అందించేందుకు ఎంతో కృషి చేస్తుందన్నారు. గతంలో ప్రైవేటు పాఠశాలలోనే ఇంగ్లీషు మీడియం ఉండేదని. అప్పటిలో 10శాతం ధనికులు అక్కడ చదువుకోని ఉన్నత స్థానంలో ఉన్నారని, తనలాంటి సామాన్యులు తెలుగు మీడియంలో చదువుకొని నేటికి వెనుకబడి ఉన్నామన్నారు. సంకల్పగుణం ఉన్న వ్యక్తిగా ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వ బడులలో ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టడం, ఆసుపత్రులను ఆధునీకరించి నాణ్యతమైన విద్య. వైద్యం అందిస్తున్నారు. అప్పటిలో మహానాయకుడు ఎన్ టీఆర్ పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం అందించి మంచి పాలన అందించారని, వైఎస్ రాజశేఖర్రెడ్డి ఆరోగ్యశ్రీ ఫీజు రీయంబర్స్ వంటి పథకాలు పెట్టి పేదలకు ఆదుకున్నారని, చంద్రబాబు టెక్నాలజీపై దృష్టి పెట్టి ఐటీ రంగం అభివృద్ధికి కృషి చేశారన్నారు. రాష్ట్రాలకు కేంద్రాలు కూడా సహకారం అందించాలన్నారు. కిడ్నీ మూలాలు కనుగునేందుకు పలాస లో కిడ్ని రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఆసుపత్రిలో నెఫ్రాలజిస్ట్ తో పాటు పలువురు నైపుణ్యం గల వైద్యులు, అత్యానిధిక వైద్యపరికరాలు ఉన్నాయని, రానున్న కాలంలో ఇక్కడ కిడ్నీ మార్పిడి కూడా జరుగుతాయని చెప్పారు. గ్రామాలలో పరీక్షలు నిర్వహించి 21 శాతం మంది రోగులు ఉన్నారని గుర్తించామని, తాగునీరు, జెనిటిక్ పరీక్షలు వంటి ఎన్నో రకాల పరీక్షలు చేస్తున్నామని, దీనిపై పూర్తి స్థాయిలో అధ్యయనం జరుగుతుందని, ప్రజలు, రోగులు అపోహాలకు గురికాకుండా సకల సౌకార్యాలు, అన్నిరకాల రోగాలకు సంభందించిన వైద్యులు పూర్తి స్థాయిలో ఉన్న కిడ్ని రీసెర్చ్ సెంటర్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో డాక్టర్ వై కృష్ణమూర్తి, డాక్టర్ మట్ట ఖగేశ్వరరావు, కిడ్నీ ఆసుపత్రి నెఫ్రాలజిస్ట్ బాలాజీ, ఎల్ రుద్ర మూర్తి తదితరులు పాల్గొన్నారు.

గంగిరెడ్ల కుటుంబానికి పరామర్శించిన ఇండిపెండెంట్ అభ్యర్థి గాంధీ

విశాలాంధ్ర - పొందూరు : పొందూరు మేజర్ పంచాయితీ మాజీ సర్పంచ్, నాగవంశం రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గంగిరెడ్ల ఉమాదేవి భర్త సత్య నారాయణ అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందిన విషయం తెలిసినదే. ఆ కుటుంబాన్ని పరామర్శించేందుకు సోమవారం ఆమదాలవలస నియోజకవర్గ ఇండిపెండెంట్ అభ్యర్థి సువార గాంధీతో కూడిన అనుచర బృందం గంగిరెడ్ల కుటుంబాన్ని పరా మర్శించారు. ఇంటికి పెద్ద దిక్కును కోల్పోవడం దురదృష్టంగా భావించారు. మనసుని నిబ్బరం చేసుకుని జీవితాలను కొనసాగించు కోవాలని ధైర్యాన్ని కల్పించారు. తమ కుటుంబానికి ఎల్లవేళలా తన అండదండలు ఉంటాయని హామీ ఇచ్చారు. మృతుడు కుమారుడు గంగిరెడ్ల సురేష్ కుమార్ నాయుడు ని భుజం తట్టి ధైర్యాన్ని కల్పించారు. పెదనాన్న ఆశయాలు సాధనకు గంగిరెడ్డి శివ కుమార్ కృషి చేయాలని తన వంతు ప్రోత్సాహాన్ని ఎల్లవేళలా ఉంటాయని హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీటీసీ కోరుకొండ సాయికుమార్, రాపాక మాజీ ఎంపీటీసీ గజాల సూర్యారావు, వందాన అప్పన్నలతో పాటు పలువురు గాంధీ అభిమానులు పాల్గొన్నారు.

111 మంది వాలంటీర్లు రాజీనామా

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఆమదాలవలస పురపాలక సంఘం, మండ ల పరిధిలో ఉన్న 30 సచి వాలయాల పరిధి లో 111 మంది వాలం టీర్లు సోమవారం సాయంత్రానికి రాజీనామా చేసిన వారిలో ఉన్నారు. 498 మంది వాలంటీర్లుకు గాను 111 మంది రాజీనామా చేశారు. కనుగుల వలస, తొగరాం, ఎన్ టీ వాడ, చీమల వలస, పట్టణంలోని కృష్ణాపురం, మెట్టక్కి వలస స్థానిక నాయకుల ఒత్తిడితో వీరంతా రాజీనామా చేసినట్లు తెలిసింది. వైసీపీ తమ రాజకీయ లబ్దికోసం వాలంటీర్లను ఎలా వినియోగించుకోవాలో తెలిసింది. అలాగే వారిని ఎలా వదిలించుకోవాలన్నా అంశం తెరపైకి వచ్చేసరికి ప్రతిపక్షాలపై నెట్టి వారి రాజకీయ లబ్దికోసం వినియోగించు కుంటు న్నారు అన్న విమర్శలు ఉన్నాయి. ఇందుకు సాక్ష్యం వాలంటీర్లకు గతంలో ఇచ్చిన ఆర్డర్ కాపీలే ఉదాహరణలు.2024 మే 31వ తేదీకి వారి పనికాల పరిమితి ముగుస్తుంది. ఆ తరువాత వారికి జీతాలు కూడా రావు. మళ్లీ కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాతే వారిని కొన సాగించేందుకు ఒప్పందాలు చేసుకోవ లసి ఉంటుంది. అనేకమంది వైసీపీ నాయకులు వాలంటీర్లు పై తీవ్ర భక్తుడు చేస్తున్నప్పటికీ వారి ఇంకా రాజీనామా చేయలేదు. నేతల ఒత్తిళ్లను మెజారిటీ వాలంటీర్లు పట్టించు కోలేదు. తాను 50,000 ఆదాయం నెలకు వాలంటరీలకు వచ్చేలా చేస్తానని చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వటంతో ఎక్కువ మంది టిడిపి అనుకూలంగా మారుతున్నట్లు ప్రచా రం జరుగుతుంది. నామినేషన్ల ప్రక్రియ మొద లయ్యేసరికి ఇంకా ఎంతమంది రాజీనామా చేస్తారు వేచి చూడాల్సి ఉంది.

చెత్త ప్రాంగణంలో రేపటి పౌరులు

- స్పందించని యంత్రాంగం

- గుప్పుడిపేట అంగన్ వాడి కేంద్రం దుస్థితి

విశాలాంధ్ర - పోలాకి : పరిశుభ్రతతోనే ఆరోగ్యం అంటూ కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్న ప్రభుత్వం ఇక్కడ చెత్తపై ప్రభుత్వ యంత్రాంగం స్పందించక ఆ ప్రాంగణంలో చిన్నారులు బోధనలు వింటున్నారు. గుప్పెడుపేటలో మాత శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న అంగన్ వాడి కేంద్రం -3 భవనం చుట్టూచెత్తతో నిండి ఉంది. దీంతో చిన్నారులు ముక్కు మూసుకుంటూ కేంద్రం నిర్వాహకుల బోధన వింటున్నారు.30 మంది చిన్నారుల గల కేంద్రం వైపు వీస్తున్న గాలితో ఆరోగ్యం క్షీణిస్తుందని తల్లిదండ్రులు తల్లడిల్లుతున్నారు. ఎక్కువమంది సచివాలయ సిబ్బంది ఉన్నప్పటికీ పారిశుద్ధ్య కార్మికులతో పని చేపించడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సచివాలయ కార్యదర్శి సెలవులో ఉన్నారని గుల్లవానిపేట కార్యదర్శి ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తున్నారని సిబ్బంది తెలిపారు. గ్రామాభివృద్ధి ధ్యేయంగా సేవలందించవలసిన సచివాలయ సిబ్బంది కొందరు సేవలలో సమయపాలన పాటించడం లేదని గ్రామస్తులు చెప్తున్నారు. పరిశుభ్రతలో గ్రామస్తులతో చైతన్యం కల్పించే బాధ్యత సచివాలయ సిబ్బందిపై ఉందని విశ్లేషకులు చెప్తున్నారు. చిన్నారులకు అంటూ రోగాలు కలగక ముందే చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. స్థానిక వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కల్పించుకుని చిన్నారుల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు.

10న జరుగు ఎన్నికల ప్రచారంలో అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనాలి

ఎంపీపీ ఉమామల్లేశ్వరరావు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : కోటబొమ్మాళి మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం పార్లమెంటు అభ్యార్థి పేరాడ తిలక్, టెక్కలి నియోజకవర్గ అభ్యార్థి దువ్వాడ శ్రీనివాస్‌ల ఆద్వర్యంలో ఈనెల 10వ తేదీన ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారని, ఈ కార్య క్రమానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన పిలుపు నిచ్చారు. సోమవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాల యంలో మండల పార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళిల అధ్వర్యంలో ఆయన మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. 10వ తేదీన సాయంత్రం 4 గంటలకు పేరాడ తిలక్, దువ్వాడ శ్రీనివాస్‌లు కొత్తపేట నుంచి కోటబొమ్మాళి రైతుబజారు వరకు కార్యకర్తలు, నాయకులతో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని, వైసీపీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అన్నెపు రామారావు, దుక్క రోజా రామక్రిష్ణ, బమ్మిడి గణపతిస్వామి, మెట్ట సింహాచలం, కాళ్ళ సంజీవరావు, నేతింటి అప్పలస్వామి, హనుమంతు గోవిందరావు, గురువెల్లి కేశవరావు, పూజారి సత్యం,అల్లు కళ్యాణి పాల్గొన్నారు.

క్యాంపస్ కొలువులలో కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల హవా

విశాలాంధ్ర - శ్రీకాకుళం : కొలువులకు సరైన వేదిక కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల అని డైరెక్టర్ బిఎస్ చక్రవర్తి, ప్రిన్సిపాల్ కె.శివశంకర్ సోమవారం తెలిపారు ఈ సందర్భంగా వీరిరువురు మాట్లాడుతూ డిగ్రీ పట్టా అందుకోకముందే ఇప్పటివరకు 250 కార్పొరేట్ ఉద్యో గాలు సాధించడం శ్రీకాకుళం విద్యావ్యవస్థలో చరిత్ర సృష్టించామన్నారు. కాబట్టి ఇం టర్ తర్వాత ఎం చేయాలనీ ఆలోచించకుండా డిగ్రీలో తమ పిల్లలను జాయిన్ చేసి వారి ఉజ్వల భవిష్యత్‌కు దోహదపడాలని తల్లితండ్రులను చూసించారు, మంచి వార్షిక వేతనంతో కార్పొరేట్ కొలువులు (క్యాంపస్ డ్రైవ్స్)సాధించడం హర్షణీ యమని, అందుకు కారణం డిగ్రీ మొదటి సంవత్సరం నుండే ఉద్యోగాలకు ఉపయోగపడే క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతోందన్నారు. అదే విదంగా ప్రస్తుత రోజులలో సాఫ్ట్వేర్ రంగాలలో ఎంతో ప్రాధాన్యత ఉన్న కోడింగ్ పైన విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నాం అని, అంతేకాకుండా ఇంగ్లీష్ కమ్యూనికేషన్ పై మీ ప్రో, కంప్యూటర్ లాంగ్వేజ్‌లపై సిస్కో ఒరాకిల్ అకాడమీ లతో అవగహన ఒప్పందాలను చేసుకున్నామని ఇవి విద్యార్థినిలకు ఉద్యోగాలు సాధించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయన్నారు. వీటితో పాటు ప్రతీ విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. క్యాంపస్ కొలువులే కాకుండా అకడమిక్ పైన కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టి యూనివర్సిటీ స్థాయి పరీక్షా ఫలితాలలో మొదటి స్థానాలలో ఉంటున్నా మన్నారు. తమ పిల్లలను ఉన్నతమైన కార్పొరేట్ ఉద్యోగాలలో ఉండాలని ప్రతీ తల్లిదండ్రులు ఆశిస్తారని ఆ కోరికను కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలు నిజం చేస్తున్నాయన్నారు. ప్రస్తు తం తమ కళాశాలలో అందిస్తున్న శిక్షణ ప్రభుత్వ ఉద్యోగాలకు కూడా ఉపయోగ పడుతుందన్నారు. క్రమశిక్షణ, ఉత్తమ ఫలితాలు, కార్పొరేట్ కొలువులతో తమ కళాశాల శ్రీకాకుళం జిల్లాలో మొదటి స్థానంలో ఉందన్నారు. ఉద్యోగాలు సాదించిన విద్యార్థినిలను ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డా ఎన్.శేషారెడ్డి, సెక్రటరీ డా.ఎన్.సుగుణా రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డా బి.ఈ.వి.ఎల్ నాయుడు అభినందించారు.

అన్నదానం మహాదానం

- అల్లు అర్జున ఫ్యాన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహణ

- కార్యక్రమాన్ని ప్రారంభించిన మెట్ట నాగరాజు, తైక్వాండో శ్రీను

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : అన్ని దానాలలో కన్నా అన్నదానం మహాదానమని రాష్ట్ర హెూటల్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మెట్ట నాగరాజు అన్నారు. అభాగ్యుల ఆకలి తీర్చడంలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు. ఐకానిక్ స్టార్ అల్లు అర్జున్ పుట్టిన రోజును పురస్కరించుకుని నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా సోమవారం ఆల్ ఇండియా అల్లు అర్జున్ ఫ్యాన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆద్వర్యంలో శ్రీకాకుళం ఏడురోడ్ల జంక్షన్ వద్ద నిర్వ హించిన అన్నదాన శిబిరాన్ని మెట్ట నాగరాజు అఖిలభారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీను, ఉత్తరాంధ్ర కార్యదర్శి వైశ్యరాజు మోహన్, న్యూట్రీషన్ కోచ్ నాగరాజు తదిత రులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ అన్నమో రామచంద్రా అంటూ ఎంతో మంది ఆకలితో అలమటిస్తున్నారన్నారు. అటువంటి వారికి ప్రతి ఒక్కరు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. మెగా అభిమానులు ఎప్పుడు సేవా కార్యక్రమాలలో ముందు ఉంటారని, వారిలో తాను ఒక్కడినని మెట్ట నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అల్లు అర్జున్ ఫ్యాన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పుక్కళ్ళ నవీన్ సభ్యులు భాను, బన్నీ, గిరి రమణారెడ్డి, పవన్, సాయి, రాజు, జస్వంత్, వాసు, హరి తదితరులు పాల్గొన్నారు. అలాగే రామ్ చరణ్ యువత అధ్యక్షుడు తైక్వాండో గౌతం, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ గొర్లె కిరణ్ ,పెయ్యల చంటి, సాయిధరమ్ తేజ్ యువత అధ్యక్షుడు జోగిపాటి వంశీ, సీర రాజు, పండు, తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులు విజయానికి కృషి చేయాలి

సమన్వయ కమిటీలో ఎన్‌డీఏ అభ్యర్థులు విజ్ఞప్తి

విశాలాంధ్ర- రణస్థలం : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో (ఎన్‌డిఎ) ఉమ్మడి పార్టీ అభ్యార్థులు గెలుపునకు నాయకులు, కార్యక్తలు కృషి చేయాలని ఎచ్చెర్ల అసెంబ్లీ బిజేపి అభ్యార్థి నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఈఆర్) విజయనగరం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యార్థి కలిశెట్టి అప్పల నాయుడు కోరారు. సోమవరాం మండలం లోని నడుకుదిటి పాలేం ఎన్ఈఆర్ క్యాంప్ కార్యా లయంలో ఉమ్మడి పార్టీలు నియోజకవర్గ స్థాయి సమన్వయ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభు త్వం ప్రజలుపై నిరంకుస పాలన సాగిస్తుందని కావున వైసీపి ప్రభుత్వానికి ఓటు రూపంలో ప్రజలు తగిన బుద్ధిచెప్పాలని వారు ప్రజలను కోరారు. వైసీపీ పాలనలో నియోజకవర్గం అభివృద్ధి జరగ లేదని, నిరుద్యోగ సమస్యస మరింత పెరిగింది, గ్రామాల్లో ఎక్కడ కూడా రోడ్లు, కాలువలు, కనీస మౌళిక సదుపాయాలు కూడా లేవని వారు ఆరోపించారు. వైసీపీ పాలనలో రాష్ట్ర 30 ఏళ్ల అబి,వృద్ధి వెనక్కు వెళ్లిందని వారు ఆరోపించారు. టీడిపి, బిజేపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్లుగా పనిచేసి ఎచ్చెర్ల అసెంబ్లీకి నడు కుదిటి ఈశ్వరరావు కమలం గుర్తుపై, విజయనగరం పార్లమెంట్‌కు కలిశెట్టి అప్పలనాయుడుకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఉమ్మడిపార్టీ నాయుకులు ముప్పిడి సురేష్, పిసిని జగన్నాథం నాయుడు, పిన్నింటి భానోజీనాయుడు, డిజిఎం ఆనందరావు, బెందు మల్లేసు, అప్పుడుదొర, లక్ష్మణరావు, రౌతు శ్రీను, ఇజ్జాడ శ్రీనివాసరావు, దుమ్ము అశోక్, లంక ప్రభాకరరావు, మన్నే వరహామూర్తి, వెలిచేటి సురేష్, శ్యామలరావు, కనకారావు, రమేష్,కనకారావు, తోటయ్యదొర, మధుబాబు, ప్రకాశరావు,కార్యక్తలు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణి స్కూల్లో ముందస్తు ఉగాది వేడుకలు

విశాలాంధ్ర - కవిటి : మండల కేంద్రంలో గల శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాంగణంలో క్రోధి నామ ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు సోమవారం పాఠశాల ఆవరణంలో విద్యార్థులందరూ సాంప్రదాయ వస్త్ర ధారణలో పాల్గొని ప్రతి ఒక్కరూ ఉగాది పచ్చడి తీసుకు వచ్చి ఉగాది గ్రీటింగ్ ఇంటింటికి పంచి పెడుతూ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులందరూ జనవరిలో వచ్చే ఆంగ్ల నామ సంవత్సరం వద్దు ఉగాది ముద్దు అంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ మిఠాయిలు పంచి పెట్టారు. ఉగాది యొక్క విశిష్టత తెలుగు నూతన సంవత్సరం గూర్చి పాఠశాల ప్రిన్సిపాల్ పండి బిందుమాధవి విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి క్రోధి నామ ఉగాది శుభాకాంక్షలు వివిధ శాఖల అధికారులకు ముందుగా తెలియజేశారు. ఉగాది పచ్చడి గ్రీటింగును కవిటి, చుట్టుపక్కల గ్రామాలలోని ప్రతి ఇంటికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కుత్తుమలో ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర - సోంపేట : మళ్లీ రాష్ట్రానికి జగన్మో హన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా మరొకసారి అవకాశం ఇస్తే ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉంటారని రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందని నియోజక వర్గ సమన్వయకర్త, ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ అన్నారు. కంచిలి మండలం కుత్తుమ, మండపల్లి పంచాయతీలలో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇచ్ఛాపురం నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పిరియా విజయను, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌లను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి జగన్మోహన్‌రెడ్డికి కానుకగా ఇవ్వాలని కుత్తుమ, మండపల్లి పంచా యతీల్లో గడప గడపకు వెళ్లి ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, మం డల పార్టీ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయరావు, రైతు భరోసా కేంద్ర అధ్యక్షులు లడ్డుకేశవపాత్రో, మండల జెసిఎస్ అధ్యక్షులు కొనపల సురేష్, దుర్గాశి ధర్మారావు, గంగాధర్ సాహు, కీలు సత్యం పాల్గొన్నారు.

85 వేల జనాభా..60 వేల ఓట్లు

విశాలాంధ్ర - కొత్తూరు : పాతపట్నం నియోజిక వర్గంలో గల ఐదు మండలాల్లో కొత్తూరు మండలం జనాభా, ఓట్లు పరంగా అతి. పెద్ద మండలం కొత్తూరు మండలంలో ఎక్కువ ఓట్లు సాధించిన పార్టీ విజయం అని గత అనుభవాలు చెప్తున్నాయి. ప్రస్తుత జనాభా 88 వేల జనాభా తాజా ఓటర్లు 59 388 మంది. హిరమండలం ఓటర్లు 32300 మంది ....ఎల్ఎన్.పేట ఓటర్లు.28321 మంది... పాతపట్నం మండలం. ఓటర్లు. 57001 మంది. మెలియాపుట్టి ఓటర్లు.. 46101 మంది పాత పట్నం నియోజిక వర్గం లో మొత్తం ఓటర్లు 223 157 మంది.

విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : విధుల నిర్వహణలో నిర్లక్ష్యం తగదని, ఫిర్యాదు వచ్చిన వెంటనే చర్యలు చేపట్టి 24 గంటల్లో దాని పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్ స్పష్టం చేశారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఆర్‌ఓలు, ఎఆర్‌ఓలు, నోడల్ అధికారులతో సాధారణ ఎన్నికలు 2024 నిర్వహణకి సంబంధించిన ఏర్పాట్లపై సోమవారం ఉదయం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయా మండల తాహసిల్దారులు, ఎన్నికల సిబ్బంది వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఎన్నికలకు సంబందించి ఆర్‌ఓలు, నోడల్ అధికారులు చేపడుతున్న పనులు మ్యాన్ పవర్ మేనేజ్‌మెంట్, శిక్షణ, మెటీరియల్ మేనేజ్‌మెంట్, రవాణా నిర్వహణ, కంప్యూటరైజేషన్, సైబర్, సింగిల్ విండో అనుమతి సెల్ నిర్వహణ, లా అండ్ ఆర్డర్, వల్నరబిలిటీ మ్యాపింగ్, సెక్యూరిటీ ప్లాన్, ఈవిఎం, వివి పాట్ నిర్వహణ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, వ్యయ పర్యవేక్షణ, బ్యాలెట్ పేపర్, పోస్టల్ బ్యాలెట్, హెూం ఓటింగ్, మీడియా, సోషల్ మీడియా సెల్, ఎంసీఎంసీ, కమ్యూనికేషన్ ప్లాన్, ఎలక్టోరల్ రోల్స్, ఫిర్యాదుల పరిష్కారం, టోల్ ఫ్రీ, ఓటర్ హెల్ప్ లైన్, స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ ఏర్పాట్లు, కంట్రోల్ రూమ్ తదితర అంశాలపై సుదీర్ఘ సమీక్ష చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది ముందస్తు అనుమతులు లేకుండా వారు పని చేస్తున్న కేంద్రాన్ని విడిచి వెళ్ళరాదన్నారు. ఫిర్యాదు వచ్చిన 24 గంటల్లో పరిష్కారం చూపాలని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం తగదని, నిబంధనలు మీరిన అధికారులపై వేటు తప్పదన్నారు. పోలింగ్, కౌంటింగ్ కి సంబంధించి నిర్దేశించిన ఏర్పాట్లు పూర్తి స్థాయిలో ఉన్నాయో లేదో ముందుగా చూసుకోవాలని, ఎక్కడ ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. క్షేత్ర స్థాయి సిబ్బంది వారికి అప్పగించిన బాధ్యతలను అప్రమత్తంగా నిర్వహించాలన్నారు. నామినేషన్ల స్వీకరణ సమయం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 వరకూ మాత్రమేనని, మొత్తం ప్రక్రియను వీడియో గ్రఫీ చేయాలని, డీఎస్పీ స్థాయి అధికారి బందోబస్తు నిర్వహించాలని చెప్పారు. పోలింగ్ రోజున ప్రతి రెండు గంటలకు ఒకసారి ఇచ్చే పోలింగ్ శాతం విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారంలో రాష్ట్రంలోనే ఉత్తమ ప్రతిభ కనబరిచినందున ఎపిఎంఐపి, పి.డి శ్రీనివాసరావుకి కలెక్టర్ అభినందించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, డిఆర్‌ఓ ఎం గణపతి రావు, ఆర్వోలు నూరుల్ ఖమర్, భరత్ నాయక్, సి.హెచ్ రంగయ్య, లక్ష్మణ మూర్తి, రామ్మోహన్, సుదర్శన్ దొర, అప్పారావు. ఐసిడిఎస్ పీడీ బి.శాంతి శ్రీ, జీఎస్టి అసిస్టెంట్ కమిషనర్ రాణీ మోహన్, సిపిఓ ప్రసన్న లక్ష్మి, లీడ్ బ్యాంకు మేనేజర్ సూర్య కిరణ్, జిల్లా ఆడిట్ అధికారి సుల్తానా, డిటిసి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.చెన్న కేశవరావ హాజరయ్యారు.

లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి సర్పంచ్ విరాళం

కుమార్తె జన్మదినోత్సవం సందర్భంగా వితరణ

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం మరువాడ పంచాయతీ సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి, దాసురాజుల కుమార్తె మోక్ష శ్రీ పుట్టినరోజు సందర్భంగా రెడ్డిక మరువాడలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి సింహ ద్వార నిర్మాణం కొరకు రూ. 21000 విరాళాన్ని అందజేసినట్లు. ఈ మేరకు ఆ మొత్తాన్ని కుమార్తె మోక్ష శ్రీ చేతుల మీదుగా సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద సాడి.పాపారావు, వార్డ్ మెంబెర్స్ గంట.అయ్యప్ప, తిప్పాన వసంత రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు సుగ్గు వినోద్ రెడ్డి, సుగ్గు.క్రిష్టారెడ్డి, దుపాన సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తొలి విడత 'దాసన్న' ఎన్నికల ప్రచారం విజయవంతం

వైసిపి క్యాడర్‌కు 'కృతజ్ఞతలు' తెలిపిన కృష్ణదాస్

ఈనెల 25న ధర్మాన కృష్ణదాస్ నామినేషన్

విశాలాంధ్ర - నరసన్నపేట : నియోజకవర్గంలోని నరసన్నపేట, పోలాకి, జలుమూరు, సారవకోట మండలాల్లో 21పంచాయితీల్లో మొదటి విడత ఎన్నికల ప్రచారం విజయవంతం చేసిన వైసిపి శ్రేణులకు వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్ కృతజ్ఞతలు తెలియచేశారు. సోమవారం స్థానిక పోలాకి రహదారి వద్ద వున్న కళ్యాణమండపంలో నరసన్నపేట, పోలాకి మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా కృష్ణదాస్ మాట్లాడుతూ రెండవ విడత ఎన్నికల ప్రచారం ఉగాది రోజు సాయంత్రం నుండి మరో 12రోజుల పాటు జరుగుతుందని, ఈ కార్య క్రమానికి కూడా రెట్టింపు ఉత్సాహంతో వైసిపి శ్రేణులు కలిసి, మెలిసి ప్రచారంలో పాల్గొనాలని కోరారు. అంతేకాక ఈనెల 25వ తేదీన నామినేషన్ దాఖలు చేస్తానని, అనంతరం భారీ బహిరంగ సభ వుంటుందని, త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి, వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి బస్సు యాత్ర కూడా వుంటుందని అన్నారు. అలాగే పోలాకి జెడ్పీటిసి, డా.ధర్మాన కృష్ణచైతన్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా, ప్రజల్లో జగన్ నినాదం బలంగా వుందన్నారు. శ్రీకాకుళం ఎంపి అభ్యర్థిగా బరిలో వున్న పేరాడ తిలక్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రెండు ఓట్లును ఫ్యాన్ గుర్తుపై వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, ధర్మాన రాందాస్, డిసిసిబి చైర్మన్, కరిమి రాజేశ్వరరావు, ఎంపిపి, ఆరంగి మురళీధర్, పిఏసియస్ అధ్యక్షులు, పొన్నాన దాలి నాయుడు, వైసిపి ప్రతినిధులు, కెసిహెచ్‌బి.గుప్తా, చింతు రామారావు, తంగుడు జోగారావు, ముద్దాడ బైరాగినాయుడు, రాజాపు అప్పన్న, పుట్టా ఆదిలక్ష్మి, సవర శైలజ, బగ్గు రమణయ్య, పాగోటి రాజారావు, లుకులాపు రవికుమార్, కణితి కృష్ణారావు, సురంగి నర్సింగరావు,, పొట్నూరు సాయిప్రసాద్, సదాశివుని కృష్ణ, దండి జయప్రకాశ్, పాగోటి గోవిందరావు పాల్గొన్నారు.

వైసీపీకి గుడ్ బై చెప్పి టీడీపీలో చేరిన సింగూరు

విశాలాంధ్ర - పొందూరు : మండలం అచ్చిపోల వలస పం చాయితీ సింగూరు గ్రామానికి చెందిన సింగూరు లక్ష్మీ నారాయణతో పాటు పది కుటుంబాలు వైసీపీకి గుడ్ బై చెప్పి టిడిపి పచ్చదండు తీర్థం పుచ్చుకున్నారు. జిల్లా టిడిపి అధ్యక్షులు కూన రవికుమార్ సమక్షంలో సోమవారం అచ్చిపోలవలస గ్రామ సర్పంచ్ డి జగన్మోహనరావు, దుప్పల గణపతి ఆధ్వర్యంలో సింగూరు గ్రామానికి చెందిన బొడ్డేపల్లి గోవింద,తమ్మినేని సుదర్శన రావు,బాడాన కూర్మా రావు, సింగూరు లక్ష్మీనారాయణ తో కూడిన గ్రామస్తులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కూన రవి కుమార్ దేశం పార్టీ కండువాలను వేసి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గౌతు 60 ఏళ్ల అభివృద్ధిపై..

డా.సీదిరి 60 నెలల అభివృద్ధిపై చర్చకు సిద్ధమా..?

రాష్ట్ర మంత్రి డాక్టర్ సీధిరి అప్పలరాజు

విశాలాంధ్ర - పలాస : పలాస నియోజకవర్గంలో గౌతు కుటుంబం 60 ఏళ్లలో చేసిన అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్ హయాంలో 60 నెలలో తాను చేసిన అభివృద్ధి పై చర్చకు సిద్ధమా అని రాష్ట్ర మంత్రి డాక్టర్ సీధిరి అప్పలరాజు సవాల్ విసిరారు. సోమవారం పలాస మండలం మామిడిపల్లి బొడ్డపాడు, మామిడి మెట్టు, మాకన్నపల్లి, గొల్ల మాకన్నపల్లి, నీలావతి, రంగోయి పంచాయితీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండు టెండను కూడా లెక్కచేయకుండా గ్రామాలలోని వీధులలో తిరుగుతూ చేసిన అభివృద్ధి వివరిస్తూ చేయాల్సిన పనులను ప్రజల నుంచి అడిగి తెలుసుకుంటూ చేపడుతున్న ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఈ సందర్భంగా ఆయన పలు గ్రామాలలో మాట్లాడుతూ సీఎం జగన్ అధికారంలోనికి వచ్చిన తరువాత పుట్టిన పసిబిడ్డను మొదలుకొని పండు ముసలి వరకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని గతంలో ఇన్ని పథకాలు ఇచ్చిన ప్రభుత్వం ఏదైనా ఉందా అని ప్రశ్నించారు. చంద్రబాబు మూడు సార్లు ముఖ్యమంత్రిగా చేశారని, ప్రజలకు రూపాయి డబ్బులు అయినా ఇచ్చారా..? రుణమాఫీ, డ్వాక్రా రుణాలు మాఫీ చేశారా అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వంలో డ్వాక్రా రుణాలకు వడ్డీలు చెల్లించామని, చేయూత, అసరా, అమ్మఒడి వంటి ఎన్నో పథకాలు పెట్టి ప్రజలకు మేలు చేశామన్నారు. సంక్షేమ పథకాలు ఇంటికి తెచ్చిఅందించిన వాలంటీర్లపై చంద్రబాబు ఫిర్యాదు చేయడంతో అవ్వతాతలు నేడు ఎండలో పింఛను కోసం వేచి ఉంటున్నారని వారి ఉసురు చంద్రబాబుకు తగులుతుందన్నారు. ఇక్కడ వ్యక్తిగత విమర్శలు చేస్తూ నోటికి వచ్చినట్లు మాట్లాడే ఆమెను టిక్కట్టు ఇచ్చి ఇష్టమెచ్చినట్లు నన్ను ఆమెతో తిట్టిస్తున్నారని, అభివృద్ధి చేయలేని వారికి ఓటు ఎందుకు వేయాలన్నారు. కిడ్నీ ఆసుపత్రిపై, వంశదారపై లేనిపోని విమర్శలు చేస్తున్న వారు నేత్ర వైద్యులకు చూపించుకోవాలన్నారు. కిడ్నీ రీసెర్చ్ సెంటర్, వైఎస్ఆర్ సుజలదార జగన్ మన ప్రాంతానికి ఇచ్చిన వరం అని మంచి చేసిన మన జగన్ ప్రభుత్వం మళ్లీ రావాలంటే రెండవ సారి ఎమ్మెల్యే బరిలో ఉన్న తనకు, ఎంపిగా పేడాడ తిలక్ ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలాస ఎంపిపి ప్రతినిధి ఉంగసాయి, పిఎసిఎస్ అధ్యక్షులు పైల చిట్టి. వైకాపా యువజన నాయకుడు ఎంఎన్ మూర్తి,మండల సచివాలయ కన్వీనర్ దువ్వాడ రవి, సర్పంచ్లు తామాడ మధన్, సైన దేశయ్య, సొర్ర తిరుపతిరావు, ఎంపిటిసిలు మద్దిల పాపారావు, కొ రాడ నిరూప, ఉప్పరపల్లి ఉదయకుమార్, బొడ్డు సుధాకర్ వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల వాలంటీర్లు రాజీనామా....

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : పేదలకు ఇచ్చే పెన్షన్లను ఇవ్వనీయకుండా తమను బాధించారని, తమను ఎన్నో రకాలుగా అవమానించిన భరించి ఓర్చుకున్నామని మండలం లఖందిడ్డి, కోట బొమ్మాళి, హరిశ్చంద్రపురం, యల మంచిలి, ఎత్తురాళ్ళపాడు, పంచా యతీలకు చెందిన గ్రామ వాలంటీర్లు సామూహిక రాజీనామాలు చేస్తున్నామని తెలిపారు. ఆదివారం కోటబొమ్మాళి మేజరు పంచాయతీ గ్రామ వాలంటీరు సర్పంచ్ కాళ్ళ సంజీవరావు ఆధ్వర్యంలో తాము రాజీనామాలు చేస్తున్నామన్నారు. అలాగే లఖందిడ్డి పంచాయతీకి చెందిన వాలంటీర్లు సర్పంచ్ బమ్మిడి గణపతిస్వామి ఆధ్వర్యంలో, హరిశ్చంద్రపురం పంచాయతీ వాలంటీర్లు ఆ పంచాయతీ సర్పంచ్ గురువెళ్ళి కేశవరావు ఆధ్వర్యంలో రాజీనామాలు చేసి సంబంధిత కాపీను పంచాయతీ కార్యదర్శిలకు అందజేశామని వారు తెలిపారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ చంద్రబాబు, పవన్, బీజేపీ తీరుపై తాము మనస్థాపానికి గురై రాజీనామా చేస్తున్నట్లు తెలియజేస్తున్నామన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి సేవ చేస్తుంటే తమపై రాజకీయ పార్టీలు నిందలు వేస్తున్నారని, పెన్షన్లు ఇవ్వకుండా తమను అడ్డుకోవడం కలచివేసిందన్నారు. తమ వద్ద నుండి సెల్ఫోన్లు, సిమ్ములు, డివైజ్లు తీసుకున్నారని, ఉమెన్ ట్రాఫికింగ్ చేస్తున్నామని అంటున్నారన్నారు. తమకు జీవనోపాధి కల్పించి అవకాశం ఇచ్చిన జగనన్న రుణం తీర్చుకుంటామని, మళ్లీ జగనన్న ప్రభుత్వంలో మరెన్ని సంక్షేమ పథకాలు ఖచ్చితంగా పేదలకు అందడానికి తామంతా సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల విప్ బొడ్డు అప్పన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు పేడాడ వెంకటరావు, బోయిన క్రిష్ణారావు, వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైసీపీ నిరంకుశ పాలనకు స్వస్తి పలకాలి : ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్

విశాలాంధ్ర - ఆమదాలవలస : వైసీపీ ప్రభుత్వం నిరంకుశ పాలనతో రాష్ట్రం 30 ఏళ్ల వెనుక నడిచిందని అటువంటి పాల నకు స్వస్తి చెప్పవలసిన కాలం ఆసన్నమైంద ని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ అన్నారు.సోమవారం పురపాలక సంఘ పరి ధి నందగిరిపేట, మన్నెపేట, తురక పేట, నాదానపురం, సనపరవానిపేట, చింతాడ గ్రామాల్లో టిడిపి అభ్యర్థి విస్తృత ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ వ్యవ స్థలను వైసిపి నిర్వీదించేసిందని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి ప్రభు త్వం అధికారం చేపట్టిన తర్వాత అభివృద్ధిని చేపట్టడం జరుగుతుందన్నారు. కొంతమంది నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని వైసి పి వారు ఓటుకు ఎంతైనా ఇచ్చుకుంటా మని ప్రగల్భాలు పలుకుతున్నారని వారి ఎంత ఇచ్చిన తీసుకొని ఎన్డీఏ ఉమ్మడి ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. ఐదేళ్లుగా సీఎం జగన్, స్థానిక మంత్రి వారి ఇంటికి పరిమిత మయ్యారని కనీస అభివృద్ధి చేయలేదని విమర్శించారు. శివారు ప్రాంతాల్లో కనీస తాగునీరు రహదారులు మౌలిక సదుపా యాలు కల్పించడంలో నాయకులు విఫల మయ్యారని అన్నారు. ఉమ్మడి అభ్యర్థి గా పోటీ చేస్తున్న తనకు ఆదరిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ద్వారా నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో ముందు ఇస్తానని హామీ ఇచ్చారు. వైసిపి దుష్టశక్తులను ఎదు ర్కొనేందుకే ఎన్డీఏతో పోటీ చేస్తున్న సంగతి వివరించారు. ఆముదాలవలస మున్సిపాలి టీ, శ్రీకాకుళం ఎమ్మెల్యే పరిధిలో ఉన్న ఈ వార్డులకు తాగునీరు కల్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల నాయకుల తోపాటు రాంబాబు, మహేశ్వరి, దశరధుడు, బైరి సరేష్, అప్పల స్వామి,బోర గోవిందరావు, సనపల కొండ లరావు, పాతిన రమణ, నాగేశ్వరరావు, తది తరులు ప్రచారంలో పాల్గొన్నారు.

ఇండిపెండెంట్ అభ్యర్థి గాంధీని బలపరుస్తూ ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర - పొందూరు : ఆమదాలవలస నియోజకవర్గ ఇండిపెండెంట్ అభ్యర్థి సువ్వారి గాంధీ కీ బలపరిచి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మాజీ ఎంపీపీ సువ్వారి దివ్య, జిల్లా గ్రంథాలయ చైర్ పర్సన్ మండలం మజ్జిలిపేట కోటిపల్లి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ఇంటింటా గెలిపించాలని కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎందరికో ఇచ్చారు అవకాశం, ఒక్కసారిమన ప్రాంత అభివృద్ధి కోసం, రాష్ట్రంలో ఆమదాల వలస నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా, అభివృద్ధి పుంతలు తొక్కేందుకు మీరంతా ప్రోత్సాహవించి సువారి గాంధీకి మీ పవిత్రమైన ఓటును వేసి గెలిపించాలని ప్రాధేయపడ్డారు. వీరికి ఇంటింటా స్వాగతం పలికారు. పురవీధుల్లో మంగళ హారతులతో నుదుట విజయతలకం దిద్దారు. ఈ కార్యక్రమంలో కనిమెట్ట మాజీ సర్పంచ్ జగన్నాదరావు, మాజీ ఎంపీటీసీలు గజాల సూర్యారావు, కోరుకొండ సాయికుమార్, సోషల్ వర్కర్ వందాన అప్పన్న, హరినాథ్ లతోపాటు వందలాది అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరుగురు వాలంటీర్లు రాజీనామా

విశాలాంధ్ర - మెళియాపుట్టి : మెళియాపుట్టి మండలం పెద్దపద్మాపురం గ్రామానికి చెందిన ఆరుగురు వాలంటీర్లు ముక్కు మ్మడిగా రాజీనామా చేస్తూ రాజీనామా పత్రాలను స్థానిక సచి వాల యంలో సోమవారం అందజేసి నట్లు కార్య దర్శి చింతల అప్పారావు తెలియజేశారు. ఇదే విషయమై ఎంపీడీవో దృష్టికి తీసుకుని వెళ్ళగా వాలంటీర్ల రాజీనామాలను ఆమోదం చేసినట్టుగా ఎంపీడీవో తెలిపారని, రాజీనామా చేసిన వాలంటీర్లు భారతి, సౌందర్య, రేణుక, వెన్నమ్మ, భార్గవి, మీనా లున్నట్లు కార్యదర్శి చింతల అప్పారావు తెలియజేశారు.

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి

టీడీపీ పలాస అభ్యర్థి శిరీషా

విశాలాంధ్ర - మందస : రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడు నాయకత్వంతో టీడీపీ ప్రభుత్వానికే సాధ్యమని టీడీపీ పలాస అభ్యర్థి గౌతు శిరీషా అన్నారు. సోమవారం మండలంలో దున్నవూరు, టంగరపుట్టి, సాబకోట పంచాయతీల్లో టీడీపీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దున్నూరు పంచా యితీ, లోహరిబంద పంచాయతీ ధర్మాపురం గ్రామాలకు చెందిన 20 మంది, టంగరపుట్టి, కుసుమాల గ్రామాలకు చెందిన 60 కుటుంబాలు, సాబకోట వైస్ సర్పంచ్ గౌరీతో పాటు 10 మంది గౌతు శిరీషా సమక్షంలో టీడీపీ పార్టీలో చేరారు. వీరికి కండువాలు వేసి టీడీపీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ గ్రామాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని అన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే ఈ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టిసారిస్తానని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బి.దుర్యోదన, లింగరాజు, రుద్రయ్య, మామిడి తాతారావు, తమిరియా భాస్కరరావు, రాంబాబు పాల్గొన్నారు.

పంచాయతీ ప్రణాళికలు పరిశీలన

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండల పరిషత్ కార్యా లయంలో ఈవో పిఆర్డి శివాజీ పాణిగ్రహి సోమవారం పంచా యతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 23 గ్రామ పంచాయతీలకు సంబంధించి 2024-25 ఆర్థిక సంవత్సరం యొక్క అభివృద్ధి ప్రణాళికలను పరిశీలించారు. వాటిలో ఉన్న లోపాలను సరి చేసి నూతన ప్రణాళికలను రూపొం దించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపిఆర్సి రిసోర్స్ పర్సన్ పేరాడ ఆనందరావు, ఎంవోటీలు కె.జయప్రకాష్, అబ్దుల్ ఖాన్, 23 పంచాయితీల కార్యదర్శులు పాల్గొన్నారు.

టీడీపీ నేతలకు వైకాపా తీర్థం

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట పట్టణంలో పలువురు టీడీపీ నేతలకు సోమవారం వైకాపా తీర్థం అందించారు. వైసీపీ అభ్యర్థి పిరియా విజయ, ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు తదితరుల సమక్షంలో పట్టణానికి చెందిన టీడీపీ కార్యకర్తలకు వైకాపా కండువాలు వేసి సాదరంగా వైసీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన పండి సింహాచలం, పొందూరు పెద కృష్ణారావు, కుత్తుం చిన్నారావు, రెల్ల కుమార్, అబోతుల అయోధ్య రావు, కొవ్వూరు వైకుంతరావు, దండాసి సావిత్రి తుంగాన రాజ్యలక్ష్మి, తిరుపతి, తామడ చౌదరి, లోట్ల శ్రీకాంత్, తెలుకల జగదీష్, తెలుకల చిన్ను, గేదెల చిరంజీవులు తదితర కుటుంబాలు వైకాపాలో చేరాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న వైఎస్ జగన్‌కు అండగా నిలిచి రానున్న ఎన్నికల్లో విజయాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ నగిరి ప్రభావతి, బుద్దాన శ్రీకృష్ణ, వైస్ ఎంపీపీ రేగు ప్రేమ, ఎంపీటీసీ పొడుగు కామేష్, నర్తు జానకి తదితరులు పాల్గొన్నారు.

రూ.6వేలు, 12తులాల వెండి స్వాధీనం చేసుకున్న ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక సత్యవరం జంక్షన్ జాతీయ రహదారి వద్ద ఆదివారం సాయంత్రం ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ టీం-1 సుమారు రూ. 6వేలు, 12 తులాల వెండి ఆభరణాలు స్వాధీ నం చేసుకున్నారు. ఈ విష యమై ఎఫ్.ఎస్ టీం-1 అధికారి, కూన గాయిత్రి మాట్లాడుతూ పట్టణంలోని శివనగర్ కాలనీకి చెందిన కురుమోజు నాని ద్విచక్ర వాహనంపై సత్యవరం గ్రామం నుండి నరసన్నపేట వస్తుండగా, చేసిన తనిఖీల్లో నగదు, వెండి ఆభరణాలకు పత్రాలు లేకపోవటంతో స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

ఐదేళ్లుగా రాష్ట్రంలో రాష్ట్రంలో వైసీపీ అరాచకాలు శృతి మించాయి

ఇచ్ఛాపురం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బెందాళం అశోక్

విశాలాంధ్ర - కవిటి : రాష్ట్రంలో గత ఐదేళ్లుగా వైఎస్సార్సీపీ అరాచకాలు శృతి మించాయని ఇచ్ఛాపురం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. ఈ మేరకు సోమవారం మండలంలోని ఎమ్మెల్యే అశోక్ క్యాంపు కార్యాలయం రామయ్యపుట్టుగలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని తెలుగుదేశం పార్టీకి సంపద సృష్టించడం తెలుసని, పెరిగిన ఆదాయాన్ని ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేయడాని టీడీపీ కట్టుబడి ఉందని అన్నారు. సంక్షేమ పథకాలకు టీడీపీ పెట్టింది పేరని, సంక్షేమానికి అన్న సీనియర్ ఎన్టీఆర్ బ్రాండ్ అంబాసిడర్ అని అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత 20 లక్షల ఉపాధి అవకాశాలు లేదా నెలకు 3 వేల రూపాయల నిరుద్యోగ భృతి అందిస్తామని తెలిపారు. యువతకు మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని అన్నారు. పాఠశాలలకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15 వేల రూపాయలు అందజేస్తామని అన్నారు. ప్రతి రైతుకు ఏటా 20 వేల రూపాయలు ఆర్థిక సాయం, ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు అందజేస్తామని తెలిపారు. 18 ఏళ్ళు నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1,500 రూపాయలు అందజేస్తామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని, వృద్ధులు, వితంతువులకు ప్రతి నెల ఒకటో తేదీన ఇంటి వద్దకే 4 వేల రూపాయలు పింఛను అందజేస్తామని,పెంచిన పింఛన్లను ఏప్రిల్ నెల నుంచి పరిశీలించి జూన్ నెల పెంచిన పింఛన్లను అందజేస్తామని తెలిపారు. పింఛన్ల విషయంలో వైఎస్సార్సీపీ శవ రాజకీయాలు చేస్తుందని అన్నారు. అమరావతి విషయంలో 29వేల మంది రైతులు భూములు ఇచ్చారని, అమరావతి అభివృద్ధికి సమిష్టిగా 35,000 ఎకరాల భూమిని ఇచ్చారని,అమరావతి అభివృద్ధి ప్రణాళికాబద్ధంగా జరిగి ఉంటే, ప్రభుత్వం 10,000 ఎకరాల భూమిని సేకరించి,రాష్ట్రానికి గణనీయమైన ఆదాయాన్ని పొంది ఉండేదని, జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చి అమరావతిని నాశనం చేశాడని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఉద్యోగాల్లో,కాలేజీల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించి అమలు చేసిందని,పార్టీ తీసుకున్న నిర్ణయంతోనే ఆర్టీసీలో మహిళా కండక్టర్లకు అవకాశం కల్పించారని తెలిపారు. ఒక ట్రాక్టర్ ఇసుక ధర ఇప్పుడు వైఎస్సార్సీపీ హయాంలో 5 వేల రూపాయలుగా ఉందని, తెదేపా,జనసేన,భాజపా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తామని తెలిపారు. ఏప్రిల్ 4వ తేదీన నమాజ్ చేసి తిరిగి వస్తున్న ముస్లిం మహిళపై వైఎస్సార్సీపీ నేత శ్రీనివాసరెడ్డి దాడికి పాల్పడ్డాడని,అతను బహిరంగంగా ఆమె బుర్కాను తీసివేసి,ఆమె ముఖాన్ని చూసి,ఆమెను అవమానించాడని,మైనార్టీలపై వైఎస్సార్సీపీ చేస్తున్న అరాచకాల వల్ల మిస్బా,అబ్దుల్ సలీమ్ల కుటుంబం కూడా ప్రాణాలు కోల్పోయారని, గురజాలలో మైనర్ ముస్లిం బాలికపై అత్యాచారం చేసిన నిందితుడిపై సరైన చర్యలు లేవని, నిందితుడు ఎమ్మెల్యే నంబూరి శంకరరావుకు చెందిన వారని,అతనిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. మైనారిటీలకు 4% రిజర్వేషన్ల అమలుకు తెలుగుదేశం పార్టీ హామీ ఇస్తుందని, 2014-2019 మధ్యకాలంలో టీడీపీ సుప్రీంకోర్టులో కూడా దీని కోసం పోరాడిందని తెలిపారు. ముస్లింల కోసం గతంలో తెదేపా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలన్నీ మళ్లీ ప్రారంభిస్తామని అన్నారు. పేద ప్రజలకు టీడీపీ హయాంలో 12 లక్షల 50 వేల టిడ్కో ఇళ్లు కట్టించామని అన్నారు. జగన్ రెడ్డి రాష్ట్రంలోకి గంజాయి,జె బ్రాండ్ మద్యం,డ్రగ్స్ తీసుకొచ్చారని, ప్రతి కిరాణా షాపులో గంజాయి దొరుకుతుందని, వైఎస్ఆర్సిపి నాయకులు అమ్ముతున్నారని తెలిపారు. గత ఐదేళ్లలో పెట్రోల్,డీజిల్,విద్యుత్ చార్జీలు,నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని తెలిపారు. రక్షిత మంచినీటి పథకం కింద ప్రతి ఇంటికి తాగునీరుని అందిస్తామని, అధికారంలోకి వచ్చిన వెంటనే చీప్ లిక్కర్ను నిషేధిస్తామని, అధికారంలోకి వచ్చిన మొదటి 100 రోజుల్లో గంజాయి, జె బ్రాండ్ మద్యాన్ని నిషేధిస్తామని, జగన్ మోహన్ రెడ్డి చీప్ లిక్కర్ వల్ల ప్రజల ఆరోగ్యం పాడైపోయి ఆసుపత్రి పాలవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు బెందాళం రమేష్, ప్రగడ మణిబాబు, ప్రగడ శ్యామ్, వజ్జ రంగారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అధిష్టానం నిర్ణయం కోసం కలమట నిరీక్షణ

తాత్సర్యంతో అయోమయంలో టీడీపీ క్యాడర్

విశాలాంధ్ర - కొత్తూరు : పాతపట్నం టీడీపీ టికెట్ ఆశించి భంగపడిన మాజీ ఎమ్మెల్యే కలమట వెంకట రమణ మూర్తి ఐదు రోజుల క్రితం తన ముఖ్య అనుచరుల తో హైదరాబాద్ టీడిపి జాతీయ కార్యాలయంకు వెళ్లి ఆ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడును కలసి తనకు టికెట్ రాని విషయాన్ని, అందుకు కారణాలు చెప్పాలని నిర్మొహ మాటంగా అడిగినట్లు సమాచారం. తనకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని కలమట అధినేత బాబు ను కోరినట్లు సమాచారం. టిక్కెట్ మార్చడం తప్పా వేరే ఆప్షన్ తనకు లేదు అని కూడా కలమట అన్నట్లు ఆయన సన్నిహిత వర్గాలు చెపుతున్నాయి. నాలుగైదు రోజుల్లో ఒక నిర్ణయం తీసుకుం టామని అధినేత బాబు, కలమటకు నచ్చజెప్పినట్లు సమాచారం కాగా టీడీపీ.టికెట్ దక్కించుకున్న మామిడి గోవిందా రావు (ఎంజీఆర్) గత పది రోజులుగా ఎన్నికల ప్రచారాన్ని కొన సాగిస్తున్నారు. పార్టీ తమకు ముఖ్యం అంటూ, కొంత మంది టీడీపీ నాయుకులు ఎంజీఆర్ వెంట ప్రచారం లో ఉంటున్నారు, కారు చీకట్లో కాంతి రేఖ (,మెరుపు) లా టిక్కెట్ మారే అవకాశాలు లేక పోలేదు ? అన్న ఓ చిరు ఆశా కలమట ,ఆయన అనుచర గణం లో వ్యక్తమవుతుంది పాతపట్నం టీడీపీ టికెట్ ఎంపిక లో అధిష్టానం ఎక్కడైనా పొరపాటు జరిగుండచ్చు? లేదా జరగక పోవచ్చు? ఏదైనా టికెట్ దక్కిన నేత కొన్ని రోజులుగా ప్రచారం సాగి స్తుండగా , కాదు మీరు వెనుకకు తగ్గండి, అని టీడీపీ అదిష్టానం చెప్తుందా ?! అన్నది వేయి డాలర్ల ప్రశ్న ,కాగా కలమట ఏకైక డిమాండ్ "పాతపట్నం టీడీపీ టికెట్ ఇప్పుడు ఇచ్చిన వారిని మార్చి త నకు ఇవ్వాలి, అనూహ్య రాజకీయ పరిణమాలు చోటు చేసుకుంటే తప్పా ఇది సాధ్యం కాక పో వచ్చు అని విశ్లేషకులు భావిస్తున్నారు.....తాజా సమాచారం కలమట కు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఇచ్చిన నాలుగైదు రోజుల గడువు. (నిర్ణయం చెప్పడానికి).ముగిసింది. ఇప్పుడు మరి అతి కొద్ది రోజుల్లో కలమట వెంకట రమణ తన భవిషత్ రాజకీయ ప్రణాళిక రుపొందించ నున్నారు.అని విశ్వసనీయ సమాచారం మరి రానున్న రోజుల్లో పాతపట్నం రాజకీయాలు ఏ మలుపు తిరుగు తాయో ?వేచి చూడాలి

మాతృభాషపై మమకారం పెంచుకోవాలి

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : మాతృభాషపై మమకారం పెంచుకోవాలని ట్రిబుల్ ఐటీ శ్రీకాకుళం క్యాంపస్ ఓ ఎస్ డి ప్రొఫెసర్ ఎల్ సుధాకర్ బాబు అన్నారు ఎక్కడ క్యాంపస్లో సోమవారం తెలుగు శాఖ ఆధ్వర్యంలో త్రివన్ క్లబ్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక యూనివర్సిటీలో సాహిత్యం పై ఆసక్తి పెంచాలన్నారు ఏవో ముని రామకృష్ణ మాట్లాడుతూ తెలుగు భాషలో ఆన్లైన్లో మ్యాగజైన్ తీసుకొచ్చేలా ప్రయత్నం చేస్తామన్నారు కవితలు కథలు వ్యాసాలు, ఆధ్యాత్మిక పుస్తకాలు నవలలు తదితర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో మోహన్ కృష్ణ చౌదరి ఫైనాన్స్ ఆఫీసర్ అసిరి నాయుడు వెల్ఫేర్ డీన్ గేదెల రవి తెలుగు శాఖ విభాగాధిపతి డాక్టర్ జి ప్రకాష్ రావు అధ్యాపకులు డాక్టర్ పెద్దింటి ముకుందరావు పాల్గొన్నారు.

లో వోల్టేజి సమస్య పై సబ్ స్టేషన్ వద్ద నిరసన

విశాలాంధ్ర - పొందూరు : మండలం లైధామ్ ఎస్సీ కాలనీలోలో ఓల్టేజీ సమస్య తక్షణమే పరిష్కారం చేయాలని పొందూరు సభ స్టేషన్ వద్దనిరసన తెలిపారు. తమ కాలనీలో ఉన్న ట్రాన్స్ఫార్మ కెపాసిటీ చాలక పోవడం కారణంగా వోల్టేజి సమస్య ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీటి కారణంగా ప్రజలు ఇక్కట్లు తీవ్రమవుతున్నాయని ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవ లేదంటే ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని సర్పంచ్ గొర్ల అనంత రామకృష్ణ తో కూడిన గ్రామస్తులు సంబంధిత ఏ ఇ కీ వినతి పత్రాన్ని కూడా అందించారు.

పొత్తుతో వైకాపాను చిత్తు చేస్తాం

- టీడీపీ, జనసేన, బీజేపీల పొత్తు అంత ఆషామాషీ కాదు
- మూడు పార్టీలు కలిసి సీఎం వైఎస్ జగన్‌కు ముచ్చెమటలు పట్టిస్తున్నాయి..
- ఎన్డీఏ కూటమిలో బోయిన గోవిందరాజులు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : తెలుగుదేశంపార్టీ, జనసేన, బీజేపీ పార్టీలతో పొత్తు పెట్టుకున్న విషయం అంత ఆషామాషి కాదని, ప్రస్తుతం జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైకాపాన్ని చిత్తు చేయడానికి ఈ మూడు పార్టీలు కలిశాయని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు అన్నారు. సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టెక్కలి నియోజకవర్గ ఎన్డీఏ కూటమితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు పార్టీలు కలిసి సీఎం వైఎస్ జగన్‌కు పట్టిస్తున్నాయని. ఆ దెబ్బతోబస్సు యాత్ర అని బయలుదేరి కార్యకర్తలను, నాయకులను ఐక్యం చేయడానికి నానా తంటాలు పడుతున్నాడని ఆరోపించారు. ప్రభుత్వం పై నిరుద్యోగులు, అక్షరాసులు, ఉద్యోగులు తీవ్ర వ్యతిరేకంతో ఉన్నారన్న విషయాన్ని గుర్తు చేశారు. వారంతా ఎన్నికలు ఎప్పుడు వస్తాయా... ఎప్పుడు జగన్‌కు ఇంటికి పంపుదామని ఎదురుచూస్తున్నారని చెప్పారు. కాబట్టి మనమంతా ఏకమై టెక్కలి నియోజకర్గంలో ప్రతి గ్రామానికి వెళ్లి వైకాపా పార్టీ నేతలు ఇచ్చే కాసులను తీసుకొని ఓటు బటన్ మాత్రం సైకిల్ గుర్తుపై వేయాలని ప్రజలకు చెప్పాలని ఆయన సూచించారు. తెలుగుదేశం పార్టీ నిర్వహించే కార్యక్రమాలకు మహిళలు తండోపతండాలుగా తరలి వస్తున్నారంటే వైకాపా పార్టీపైన వారికి ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతుందన్నారు. అలాగే టెక్కలి నియోజకవర్గంలో ఏ గ్రామంలో ఏ పార్టీకి బలముందో ఆపార్టీ నాయకులు ముమ్మరంగా ప్రచారం చేసి కుటమి అభ్యర్థులు అచ్చెన్నాయుడు, రామ్మోహన్‌నాయుడుల మెజారీటిని పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అలాగే టెక్కలి నియోజకవర్గ జనసేన నాయకులు కణితి కిరణ్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పూడి తిరుపతిరావు, టెక్కలి నియోజక వర్గ కన్వీనర్ అట్టాడ అట్టాడ రవిబాబ్జిలు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమితో ఏపీలో చంద్రబాబును ముఖ్యమంత్రిని చేద్దామని, ఇండియాకు నరేంద్రమోదీకి ప్రధాన మంత్రిని చేద్దామని వారు కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టెక్కలి నియోజక వర్గ టీడీపీ నాయకులు బగాది శేషు, పినకాన అజయ్ కుమార్, జీరు బీమారావు, టెక్కలి నియోజకవర్గ తెలుగుయుత మహిళ అధ్యక్షురాలు పూజారి శైలజ, మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి, కామేశ్వరావు, తర్ర రామక్రిష్ణ, జనసేన టెక్కలి నియోజకవర్గ నాయకులు పల్లి కోటేశ్వరరావు, పాగోటి అనిల్ కుమార్, బీజేపి మండల పార్టీ అధ్యక్షుడు మెట్ట తిరుమలరావు, టెక్కలి నియోజకవర్గ టిడిపి తెలుగుయువత కార్యదర్శి కోట సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు నిత్యవసర వస్తువులు పంపిణీ

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : మండలంలోని భగీరథపురంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో హరి మహదేవ్ హెల్ప్ ఫౌండేషన్ సారథ్యంలో వృద్ధులకు నిత్యవసర వస్తువులు దుస్తులను సోమవారం అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్క్రాస్ సొసైటీ చైర్మన్ పి జగన్ మోహన్ రావు మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు సేవా నిరతితో ఇలాంటి ప్రజలను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి పింకీ చైతన్య హరి మహదేవ్ హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తండ్రి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా టీడీపీ ప్రచారం

విశాలాంధ్ర - పలాస : పలాస మండలం నీలిభద్ర, పెద్ద నారాయణపురం గ్రామాల్లో సోమవారం పలాస టిడిపి అభ్యర్థి గౌతు శిరీష, ఎంపీ అభ్యర్థి రామ్మోహన్ నా యుడు గెలి పించాలని టిడిపి నాయకులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. అనంతరం టిడిపి అధినేత చంద్ర బాబు నాయుడు అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి విఠల్ రావు, దువ్వాడ సంతోష్ రామ్ నాయుడు, తమ్మినేని గంగారం, ఈశ్వరరావు, అవగాన దశరథ, బెండి నీలకంతం, బూర్లే సూర్య కృష్ణంరాజు, రఘుపాత్రుని సుధాకర్, కోనరి రవి,పైల విష్ణు, చాపల తిరుపతిరావు, బమ్మిడి కృష్ణారావు,అంబాల లక్ష్మణరావు టీడీపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బోరుభద్ర, పాలతలగాం పంచాయితీల్లో జై భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రచారం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : జై భారత్ జాతీయ పార్టీ టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బైపల్లి పరమెస్వరరావు సోమవారం బోరుభద్ర, పాలతలగాం పంచాయితీల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామా లలో కొత్త పార్టీ అయినప్పటికీ అడుగడుగున స్వాగతం పలికారు. జై భారత్ కి జై అంటూ యువకులు, మహిళలు ప్రజలు ఆహ్వానించారు. ఆయనతో పాటు స్థానిక ప్రజలు, యువకులు మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థులందరూ ఉన్నత స్థానంలో నిలవాలి

జేసీఐ శ్రీకాకుళం మెయిన్ అవగాహన కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ ఎం.అవతారం

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : తల్లి, తండ్రులకు మనమంతా రుణపడి ఉన్నామని, జన్మనిచ్చిన తల్లి తండ్రులకోసం మనం ఎంత చెప్పినా తక్కువేనని స్థానిక మునసబుపేటలో గల గాయత్రి కాలేజెస్ ఆఫ్ సైన్స్ అండ్ మేనేజమెంట్ కళాశాల సహకారంతో సోమవారం జెసిఐ శ్రీకాకుళం మెయిన్ అధ్యక్షులు కూన అనీల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. అవతారం అన్నారు. ఈ సందర్భంగా అవతారం మాట్లాడుతూ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, మీకు గాయత్రి కళాశాల దొరకటం అదృష్టమని, కొన్ని చెడు వ్యసనాలకు లోబడి చదువుని నిర్లక్ష్యం చేస్తూ తప్పుత్రోవలో వెళ్తున్నారన్నారు. గత మూడు సంవత్సరాలలో జరిగిన రహదారి ప్రమాధాల వివరాలను చిత్రాలను ప్రొజెక్టర్ సహాయంతో విద్యార్థులందరికీ చూపిస్తూ, ప్రమాధాలకు కారణమైన వివరాలను విద్యార్థులకు అర్ధమయ్యే విధంగా వివరించారు. విద్యార్థులు కళాశాలకు వచ్చేటప్పుడు, వెళ్ళేటప్పుడు జాగ్రత్తలు తీసుకొని వాహనాన్ని నడపాలని, శిరాస్త్రావనం లేకుండా వాహనాన్ని నడపకూడదని, రోడ్డు ప్రమాద బాధితుల కన్నీటి గాధలు వర్ణితా రాహిత్యమని, ప్రాణాలు కోల్పోవటం వలన మీ చదువులతో పాటు, జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. మీకు ఎటువంటి సమస్యలున్నా కళాశాల యాజమాన్యానికి, తల్లితండ్రులకు చెప్పాలని, పిరికితణంతో చావటం సమస్యకు పరిస్కారం కాదని, విద్యార్థులందరూ కష్టపడి, ఇష్టపడి చదువుతూ, భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాళన్నారు. జేసిఐ అధ్యక్షులు కూన అనిల్ కుమార్, ఉపాధ్యక్ములు ఉర్లం. శివతేజ మాట్లాడుతూ విద్యార్థులు సమాజంపై సరైన అవగాహన లేకపోవటంతో తప్పటడుగులు వేస్తున్నారని, జేసిఐ శ్రీకాకుళం మెయిన్ ఆధ్వర్యంలో నిరంతరం అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. పూలఖండం శ్రీనివాసరావు మాట్లాడుతూ సిఐ అవతారం చెప్పిన సలహాలను, సూచనలను విద్యార్థులందరూ పాటించాలని, జెసిఐ శ్రీకాకుళం మెయిన్ చేస్తున్న అవగాహన కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జేసీఐ శ్రీకాకుళం మెయిన్ సభ్యులు మామిడి పోసక్ కుమార్, కిల్లి శేఖర్, సుప్రజ రౌతు, గాయత్రీ కళాశాల తెలుగు విభాగాధిపతి బి. గౌరీ శంకర్, అప్పలనాయుడు, కెవి సత్యన్నారాయణ, ఐక్యూఎసి కోఆర్డినేటర్ మార్థండ కృష్ణ, విద్యార్థి విభాగం కోఆర్డినేటర్ పాడుగు చరణ్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

తండేల్ సినీ సాంకేతిక బృందం సందర్శన

విశాలాంధ్ర - ఎచ్చర్ల : గీతా ఆర్ట్స్ బ్యానర్ పై నాగచైతన్య, సాయి పల్లవి ప్రధాన పాత్రధారులుగా నిర్మిస్తున్న తండేలు చిత్రం సాంకేతిక బృందం సోమవారం మండలంలోని కొత్త మత్స్యలేసం గ్రామాన్ని సందర్శించింది. ఈ చిత్ర దర్శకుడు చందు ముండేటి ఆధ్వర్యంలో అసిస్టెంట్ డైరెక్టర్లు కెమెరా మ్యాన్లు తీర ప్రాంతాన్ని పరిశీలించారు ఈ నెలాఖరులో కొన్ని సన్నివేశాల చిత్రీకరణకు సన్నాహాలు చేస్తున్నారు గుజరాత్కు చేపల వేటకు వెళ్లి పాక్ కోస్ట్ గార్డులకు చిక్కని ఇతివృతం ఆధారంగా ఈ సినిమా నిర్మిస్తున్నారు ఎప్పటికీ సినిమా హీరో అక్కినేని నాగచైతన్య ఈ గ్రామాన్ని సందర్శించి మత్స్యకారులతో మాట్లాడారు సినిమా సాంకేతిక బృందాన్ని మత్స్యకారులు సాదరంగా స్వాగతించి తమ అనుభవాలను వారితో పంచుకున్నారు.

క్యాన్సర్ బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : శ్రీకాకుళం జిల్లా, కళ్లేపల్లి గ్రామానికి చెందిన లోకనాథం పద్మ, గ్రామ పరిధిలో గల మనినాగేశ్వర స్వామి ఆలయం బయట సేవకురాలుగా ఉండేవారని, ఆలయానికి వచ్చే భక్తులు చేసిన సహాయంతో జీవనం సాగిస్తూ, భయంకరమైన మెదడు కేన్సర్ బారిన పడి ఇబ్బందుల్లో ఉన్నారని సిక్కోలు స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు ఉర్లం .శివతేజ అన్నారు ఈమె ప్రస్తుతం కీమో థెరపీ చేయించుకుంటున్నారని, భర్త కొద్ది నెలల క్రితం చనిపోగా, ఒంటరి జీవనం కొనసాగిస్తున్నారన్నారు. వైద్యానికి, తిండికి ఇబ్బందిపడుతూ గ్రామస్థుల సహకారంతో సిక్కోలు స్వచ్ఛంద సంస్థను సంప్రదించగా, స్పందించిన సభ్యులు తక్షణమే దాతల సహకారంతో 11 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆమెకు సోమవారం అందించామని తెలిపారు. సేవలకు ప్రతిరూపం సిక్కోలు స్వచ్ఛంద సేవా సమితని, ఈ కుటుంబానికి అండగా నిలవాలనుకుంటే గూగుల్ పే, ఫోన్ పే లేదా నేరుగా గాని సంప్రదించవచ్చాన్నారు. -9652021439. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు శివతేజ, జగదీష్, బాలకృష్ణ, చరణ్, రాజు యాదవ్ గ్రామ పెద్దలు జయనంద తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నవతరం సేవా సంస్థ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - పలాస : నవతరం సేవ సంస్థ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోమవారం నవతరం సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రాణదాత బ్లడ్ బ్యాంక్ సౌజన్యం తో తలసేమియా పిల్లల కొరకు మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా 30 మంది రక్తదాతలు రక్తం దానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కూన పవన్ కుమార్, డాక్టర్ ప్రధాన్, డాక్టర్ రామ్ నరేష్, డాక్టర్ మేఘనలు పాల్గొన్నారు. యువత స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేయడంతో ప్రతి రక్త దాతను ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో నవతరం సేవా సంస్థ ఫౌండర్ రవితేజ, అద్యుక్షులు సుప్రజ, శివ తేజ, ఉమా శంకర్ ,లైన్స్ బ్లడ్ బ్యాంక్ సునీల్, శ్రితేజ బ్లడ్ బ్యాంక్, మెక్ష బ్లడ్ బ్యాంక్, జిఎన్వి జువెలరీస్ లక్కీ షాపింగ్ మాల్ వ్యక్తులు మరియు ఇటీవల ఆర్గాన్ డోనర్ సాయిచంద్ తల్లిదండ్రులు, కమిషనర్ సునీత కృష్ణ, బ్లడ్ మోట °వేటర్ మనోజ్ పాల్గొన్నారు. అనంతరం వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల వారికి సన్మాన కార్యక్రమాలు జరిపారు. యువతరం సేవా సంస్థ, మైటీ సేవా సంస్థ, ఎస్వీ.ఎస్.ఎస్, సీతయ్య ఫౌండేషన్, వృత్ర ఫౌండేషన్, రక్షణ సేవా సంస్థ, సమరసతా సేవా సంస్థ, ఉద్దానం హెల్పింగ్ సొసైటీ, వే టు సక్సెస్ దామోదర్ పాల్గొన్నారు.

తొలి విడత దాసన్న ఎన్నికల ప్రచారం సూపర్ సక్సెస్

విశాలాంధ్ర - జలుమూరు : తొలి విడత ప్రచారం పరుగులు పెట్టించి.... ప్రజలచే బ్రహ్మ రథం పట్టించిన పార్టీ శ్రేణులకు మాజీ డిప్యూటీ సీఎం, జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసన్నపేట సిట్టింగ్ శాసన సభ్యులు ధర్మాన కృష్ణదాస్ కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ఉదయం పోలాకి రోడ్డున ఉన్న ఎస్.ఎల్.వి.డి కళ్యాణ మంటపంలో నరసన్నపేట, పోలాకి మండలాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకూ నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 21 పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం చేపట్టడం జరిగిందన్నారు. అన్నీ గ్రామాల్లో క్యాడర్ అంతా కలిసికట్టుగా మొదటి విడత ప్రచారంలో పాల్గొని.. విజయవంతం చేసారని... ప్రజలచే ప్రేమాభిమానాలు చూపించారని పేర్కొన్నారు. ఉగాది రోజు సాయంత్రం నుండి 12 రోజులపాటు.. మళ్లీ రెండవ విడత ప్రచార కార్యక్రమం మొదలవుతుందని ఈ రెండవ విడత ప్రచార కార్యక్రమాన్ని కూడా అదే ఉత్సాహంతో కలిసి పనిచేసే విజయవంతం చేయాలని కోరారు. ఈ నెల 25 నామినేషన్ దాఖలు చేసిన రోజున భారీ బహిరంగసభ ఉంటుందన్నారు. అలాగే త్వరలో పార్టీ అధినాయకుడు జగన్మోహన్ రెడ్డి బస్సు యాత్ర కూడా ఉంటుందని... విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు అంతా సిద్ధంగా ఉండాలని కోరారు. రానున్న నెల రోజులు పాటు పార్టీ శ్రేణులు ఏ అరమరికలు లేకుండా... నిబద్ధతతో కష్టపడి పనిచేసి పార్టీ విజయం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ సారి పార్లమెంట్ స్థానం మనం కొట్టితీరాలని, అందరూ రెండు ఓట్లు కూడా ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసే విధంగా ఓటర్లకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లిరాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్, నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ ఇప్పుడు ధమా బుస్ ప్రచారం ప్రారంభించిందన్నారు. ఎక్కడోదగ్గర ఐదుగురికి కండువాలు వేసి 150 మంది చేరారని చెప్పుకునే దుస్థితిలో ఉన్నారని ఆయన ఆక్షేపించారు. తెలుగుదేశం పార్టీ ఎన్ని దొంగ ఎత్తులు.. తప్పుడు ప్రచారాలు చేసినా... కూడా ప్రజల్లో జగన్ నినాదం బలంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై బటన్ నొక్కి ఎందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. అనంతరం లిఎంపి అభ్యర్థి పేరాడ తిలక్ మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో రెండుఓట్లును ప్యాన్ గుర్తు పై ఓటు వేయించాలన్నారు.లి జగన్మోహన్ రెడ్డి ని మళ్లీ ముఖ్యమంత్రి చేసేందుకు అలుపెరుగని కృషి చేస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ అందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ధర్మాన రామదాస్, డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపీపీలు ఆరంగి మురళీధర్, ముద్దాడ బైరాగి నాయుడు, జెడ్పీటీసీ చింతు రామారావు, పిఎ సిఎస్ అధ్యక్షులు పోన్నాన దాలినాయుడు, పొందర కార్పొరేషన్ చైర్మన్ రాజాపు అప్పన్న, సుడా చైర్మన్ కోరాడ చంద్రభూషణ గుప్త, వైస్ ఎంపీపీ పాగోటి రాజారావు, తోట అప్పారావు, కలగదండు తాతారావు, పార్టీ అధ్యక్షులు లుకలాపు రవి కుమార్, కణితి క్రిష్టారావు, జేసి ఎస్ కన్వీనర్ సురంగి నర్సింగరావు, కణతి సత్తిబాబు, మహిళా అధ్యక్షురాలు పుట్టా ఆదిలక్ష్మి, సవర శైలజ, జిల్లా ప్రచార కార్యదర్శి బార్ల వేణుగోపాలరావు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు యాబాజి రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు పోట్నూరు సాయిప్రసాద్ పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు బుద్దల రాజశేఖర్, పట్టణ మహిళా అధ్యక్షురాలు సవర శైలజ, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తంగుడు జోగారావు శిష్టకరణ కార్పొరేషన్ డైరెక్టర్ సదాశివుని క్రిష్ణ, యువజన విభాగం అధ్యక్షుడు, పాగోటి గోవిందరావు, రెంటి కోట త్రినాధరావు, పోలాకి నర్సింహామూర్తి, తోపాటు నరసన్నపేట, పోలాకి మండలాల సర్పంచులు ఎంపీటీసీలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

గొండు విజయం తథ్యం : 33వ డివిజన్ టీడీపీ ఇంచార్జ్ జయమ్మ

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి గొండు శంకర్ విజయం తధ్యమని, శ్రీకాకుళం 33 వ డివిజన్ టీడీపీ ఇంచార్జ్ బచ్చు జయమ్మ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన బాబు సూపర్ సిక్స్ ప్రచార కార్యక్రమంలో తెలిపారు. ఈ సందర్భంగా జయమ్మ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీడీపీ పరిపాలనను రాష్ట్ర ప్రజలంతా కోరుకుంటున్నారని, శ్రీకాకుళం కూటమి శాసనసభ అభ్యర్థిగా గొండు శంకర్ని, లోకసభ అభ్యర్థిగా కింజరాపురామ్ మోహన్ నాయుడును అత్యధిక మెజారిటీతో గెలిపించి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు మొదటి బహుమతిగా మన శ్రీకాకుళం నియోజకవర్గన్ని బహుమతిగా ఇద్దామని అన్నారు. రాష్ట్ర ప్రజలంతా వైసిపీ నిరంకుశ పాలనకు విసిగిపోయారని, ప్రజలంతా మార్పుని కోరుకుంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా వైసిపీ చేస్తున్న మోసపూరిత కుట్రలను ఆపాలని, లేదంటే రానున్న ఎన్నికల్లో డిపాజిట్లు రాకుండా తగిన బుద్ధి చెబుతామని అన్నారు. అలాగే మేమంతా గొండు విజయానికి సైనికులుగా పనిచేస్తామని, గొండు విజయంతో మన నియోజకవర్గ సమస్యలను, తక్షణమే పరిష్కరించుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రతీ ఇంటికీ వెళ్లి రానున్న టీడీపీ పరిపాలనలో అందించే సంక్షేమ పథకాల గూర్చి వివరంగా వివరించారు. ఈ కార్యక్రమలో కుప్పిలి హరీష్, బి.మల్లేసు, ఎస్. రామలక్ష్మి, ఎస్.భారతి, జె.వీరరాజు, ఎస్.కమర, వి.పద్మవతి, బి. అప్పన్నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మైనర్ పిల్లలతో పని చేయిస్తే ఉపేక్షించేది లేదు

జిల్లా చైల్డ్ ప్రొడక్షన్

విశాలాంధ్ర - పొందూరు : పిన్న వయస్సుల పిల్లలకు వ్యాపారులు పనుల్లో పెట్టుకుంటే బాల కార్మిక నిరోధక చట్టం కింద కేసు తప్పదని, నిబంధనలకు అతిక్రమిస్తే యజమానుల ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని సీనియర్ సివిల్ జడ్జి ఆర్ సన్యాసినాయుడు డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొడక్షన్ ఆఫీసర్ కే వి రమణ లు హెచ్చరించారు. మండలం రాపాక కూడలి అలాగే పొందూరు టౌన్ పరిసర దుకాణాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు 18 సంవత్సరాల లోపు పిల్లలను గుర్తించి పాఠశాలలు చేర్పించడం జరుగుతుందని అన్నారు. పనిలో పెట్టుకుని యజమాన్యులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఆర్ వి శ్రీనివాసరావు,కొండలరావు ఏ హెచ్ టి యు నుండి అధికారులు హరి ప్రసాదరావు, ఎం అఫీజా తదితరులు పాల్గొన్నారు.

చింతాడలో టీడీపీ ఎన్నికల కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర - ఆమదాలవలస : పురపాలక సంఘ పరిధిలోని చింతాడలో టిడిపి ఎన్నికల కార్యాలయాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ సోమవారం ప్రారంభించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేప థ్యంలో స్థానికంగా అభ్యర్థి సమాచారాన్ని అందిం చేందుకు కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ టీడీపీ ఎల్లప్పుడూ ప్రజలకు చెరువుగా ఉంటుందని వారి కష్టాల్లో వెంట ఉండే పార్టీ తెలుగుదేశం అని అన్నారు వెంట వేరే పార్టీ తెలుగుదేశం అని అన్నారు. కార్యా లయం అంద రికీ అందుబాటులో ఉంటామని తెలిపారు. ఎన్నికల సామగ్రియంత ఇక్కడ ఉంటుందని కార్యకర్తలకు తెలిపారు. ఆయ నతోపాటు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి

విశాలాంధ్ర - పలాస : రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వైసీపీ ప్రభుత్వానికి ఇంటికీ పంపించాల్సిన సమయం ఆసన్నమైందని, టిడిపి, జనసేన, బిజేపి కూటమి అభ్యర్థులను గెలుపే లక్ష్యంగా పని చేయాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష పిలుపునిచ్చారు. పలాస టిడిపి కార్యాలయంలో సోమవారం ఆమె కూటమి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి నాయకులు ఒకే తాటి పైకి వచ్చి సమన్వయంతో ముందుకు పోవాలన్నారు. పలాస నియోజకవర్గంలో ప్రచారాలు విస్తృతం చేయాలన్నారు. మంత్రి సీదిరి అప్పలరాజు చేసిన అక్రమాలను ప్రజలకు వివరించి సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తు పై ఓటు వేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, బిజేపి నాయకులు రామానంద స్వామి, జనసేన నాయకులు డాక్టర్ వి దుర్గారావు, లొడగల కామేశ్వరరావు, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పలాస అభ్యర్థుల గెలుపుపై నెలకొన్న ఉత్కంఠ..?

విశాలాంధ్ర - పలాస/మందస/వజ్రపు కొత్తూరు : పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికలు మరో 35 రోజుల్లో జరుగనున్న నేపథ్యంలో పలాస నియోజకవర్గం రాజకీయాలు వేడెక్కాయి. వైసిపి,ఎన్డీఏ కూటమి పార్టీల మధ్య నువ్వా. నేనా..అన్న రీతిలో పోటీ నెలకొంది. రెండు పార్టీల్లోనూ ప్రతిరోజు కొత్తగా కార్యకర్తలు చేరడంతో ఉత్సాహం నెలకొంది. వైసిపి అభ్యర్థి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఎన్డీఏ కూటమి తరఫున టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న గౌతు శిరీష తమ తమ పార్టీల తరఫున ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. రెండు పార్టీల్లోనూ రాజకీయంగా ప్లస్, మైనస్ లు ఉన్నాయి. దీంతో ఇక్కడ అభ్యర్థుల గెలుపు పై ఊహించని విధంగా ఉత్కంఠ నెలకొంది. రోజురోజుకి రాజకీయ సమీకరణలు మారుతున్నాయి.

పలాస అసెంబ్లీ సెగ్మెంట్ లో వైసీపీ పరిస్థితి...

2019 అసెంబ్లీ ఎన్నికల్లో పలాస నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన డాక్టర్ సీదిరి అప్పలరాజు టిడిపి అభ్యర్థి గౌతు శిరీష పై పోటీ చేసి 17 వేల పై చిలుకు ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. డాక్టర్ సీదిరి అప్పలరాజు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంత్రి వర్గం లో మత్స్య పశుసంవర్ధక శాఖ మంత్రి గా కొనసాగుతున్నారు. కాశీబుగ్గ లో ప్రయివేట్ ఆసుపత్రి నడిపి వైద్యసేవలు అందించిన మంత్రి డా.సీదిరి 2017 లో వైసీపీలో చేరారు. సీదిరి రాజకీయ అరంగేట్రం సమయంలో దివంగత నేత మాజీ ఎమ్మెల్యే జుత్తు జగన్నాయకులు నాయకత్వన ఉన్న క్యాడర్ ప్రోత్సహించింది.ఆ తర్వాత 2019 ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలు నుంచి అనేక మంది వైసీపీలో చేరి ఆయనను అనుసరించారు.ఈ రెండు వర్గాలకు చెందిన క్యాడర్ కే 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మంత్రి

డా.సీదిరి అత్యధిక ప్రాధాన్యత నేటికీ ఇస్తున్నారని ఈ రెండు వర్గాలకు చెందిన క్యాడర్ కే వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన సర్పంచ్,ఎంపీటీసీ, మండల పరిషత్, జడ్పిటిసి ఎన్నికల్లోనూ పలాస- కాశీబుగ్గ మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ప్రాధాన్యత ఇచ్చారని పార్టీ శ్రేణులు అంటున్నారు. 2011 వైసీపీ ఆవిర్భావం నుంచి వైసీపీ జెండా పట్టుకుని ఊరురా తిరిగిన వైసీపీ కార్యకర్తలు 2013,2014 సంవత్సరాల్లో జరిగిన సర్పంచ్, ఎంపీటీసీ, మండల పరిషత్, జడ్పిటిసి ఎన్నికల్లోను పలాస- కాశీబుగ్గ మున్సిపాలిటీకి జరిగిన ఎన్నికల్లో వైసీపీ పార్టీని బతికించేందుకు చేతి మదుపు తో పోటీ చేశారు. ఆర్థికంగా నష్టపోయారు ఎన్నో కష్టాలు అనుభవించారు. అనేక మంది ఎన్నికల్లో గెలిచారు అనేకమంది ఓటమి చవిచూశారు.2014 అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఈ కేడరే అంకితభావంతో పనిచేసింది. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి వజ్జ బాబురావు ఓటమి చవిచూశారు.ఈ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ కోసం పని చేసిన కేడరు 2019 అసెంబ్లీ ఎన్నికల్లో డాక్టర్ సీదిరి అప్పలరాజు గెలుపు కోసం కృషి చేశారు.డాక్టర్ సీదిరి గెలిచిన తర్వాత వైసీపీ ప్రభుత్వ పాలనలో పూర్వపు వైసిపి క్యాడరు కు ... ప్రాధాన్యత ఇవ్వలేదు.దీంతో

ఈ పుర్వపు వైసీపీ క్యాదరు గత ఐదేళ్ల పార్టీ కార్యక్రమాలకు 90 శాతం వరకు దూరంగా ఉంది. ఎప్పటికీ ఈ క్యాడర్ అంతా గ్రామాల్లో పార్టీకి అంటి అంటున్నట్టుగా ఉంది.పార్టీ కోసం అంకిత భావంతో పనిచేసిన క్యాడర్ కు ప్రాధాన్యత కల్పించకపోవడం వెనుక కారణాలు ఏమిటో అంతుపట్టడం లేదు. డాక్టర్ సిదిరి అప్పలరాజు వైసీపీ రాజకీయ ప్రవేశానికి ముందు వివిధ రకాల ఎన్నికల్లో పోటీ చేసిన పార్టీ అభ్యర్థులు ప్రస్తుత వైసిపి అధికారంలో ఉన్న ఐదేళ్లు వారిని గుర్తుపట్టలేకపోవడం చర్చనీయాంశం అవుతుంది. పూర్వపు పార్టీ కేడర్ గుర్తించకుండా పార్టీ అధిష్టాన వర్గం పూర్తిగా నిర్లక్ష్యం వహించిందన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ఇకపోతే 2019 అసెంబ్లీ ఎన్నికల్లో డాక్టర్ సీదిరి గెలుపు కోసం పనిచేసిన పూర్వపు వైసీపీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ పలాస మండలం కొయ్య శ్రీనివాస్ రెడ్డి,మాజీ జడ్పిటిసి వడిశ హరిప్రసాద్, కాలింగ కుల సంక్షేమ సంఘం నాయకులు మున్సిపాలిటీ కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ బ్రదర్స్ తో పాటు అనుచర గణం మంత్రి సిదిరికి దూరమయ్యారు. వీరితో పాటు మాజీ ఎంపీపీ కొర్ల కవిత భర్త పారిశ్రామికవేత, బిజెపి నాయకులు కొర్ల కన్నారావు, దివంగత నేత మాజీ ఎమ్మెల్యే జుత్తు జగన్నాయకులు సోదరుడు జుత్తు నీలకంఠం వంటి వారు కూడా మంత్రికి దూరమయ్యారు. వీరంతా 2019 ఎన్నికల్లో సిదిరి గెలుపు కోసం కృషి చేశారు. వైసీపీ సీనియర్ నాయకుడు దువ్వాడ హెంబాబు చౌదరి అనుచరులు కూడా మంత్రి సిదిరికి దూరమై ప్రత్యర్థి పార్టీలో చేరిపోయారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ చైర్మన్ బల్ల గిరిబాబు అధికారం లోకి మంత్రి అనుచర గణం జోక్యం తరచూ చేసుకోవడంతో అడుగడుగునా అవమాన భారాన్ని మోసిన చైర్మన్ బల్ల గిరిబాబు కూడా మంత్రితో అంటి అంటున్నట్టుగా వ్యవహరిస్తున్నారు. గతంలో కొన్ని నెలల పాటు మంత్రితో దూరంగా ఉన్న సందర్భాలు లేకపోలేదు. ఇటువంటి అంశాలు నియోజకవర్గంలో కోకొల్లలుగా ఉన్నాయి.2021 సంవత్సరంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో నియోజకవర్గంలో సుమారు 40 పంచాయతీలో వైసీపీ పార్టీ నుంచి ఇద్దరేసి అభ్యర్థులు సర్పంచులుగా పోటీ చేశారు. ఇటువంటి పోటీకి పార్టీ అధిష్టానం వర్గం ప్రోత్సహించింది. ప్రస్తుతం ఈ పంచాయతీల్లో గెలుపు ఓటములు అనుభవించిన అభ్యర్థుల మధ్య సమన్వయం లేకుండా పోయింది. నియోజకవర్గంలో ప్రస్తుతం పార్టీలో క్యాడర్ నివురు గప్పిన నిప్పులా ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో మంత్రి అప్పలరాజు పార్టీని ఎలా ఏకతాటిపై ఎన్నికల్లో నడిపిస్తారన్న ఉత్కంఠ పార్టీలో నెలకొంది. కాగా సీనియర్లకు పార్టీలో గుర్తింపు లేకుండా పోయింది. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 90 శాతం కీలకమైన పదవులు సీనియర్ వైసీపీ లీడర్లకు దక్కలేదన్న అసంతృప్తి ఉంది. 2019 సంవత్సరంలో వైసీపీలో చేరిన క్యాడర్ కు మాత్రమే పదవులు ఇచ్చి 2011 నుంచి జెండా మోసిన పార్టీలో కష్టాలు నష్టాలు అనుభవించిన వారికి గుర్తింపు లేకుండా పోయిందని ఆవేదనను సీనియర్లు వ్యక్తం చేస్తున్నారు.

తిరుగులేని అభివృద్ధి...

వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పలాస నియోజకవర్గం అభివృద్ధి చెందిందని ప్రజల్లో నాటుకు పోయింది. సుమారు 1000 కోట్ల రూపాయలకు పైగా పలు రకాల అభివృద్ధికి పనులు జరిగాయి. వీటిలో ప్రధానమైనవి శుద్ధ జలం అందించే రక్షిత మంచినీటి పథకం, కిడ్నీ ఆసుపత్రి రీసెర్చ్ సెంటర్,గ్రామీణ ప్రాంతం లో రహదారులు నిర్మాణం, మూలపేట పోర్ట్ తదితర అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత సాధించారు.

పలాస అసెంబ్లీ సెగ్మెంట్ లో టిడిపి పరిస్థితి..

2019 అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ ఆరంగేట్రం చేసిన సర్దార్ గౌతు లచ్చన్న మనవరాలు, గౌతు శివాజీ కుమార్తె గౌతు శిరీష పలాస నియోజకవర్గం నుంచి టిడిపి తరఫున పోటీ చేసి ఓటమి చవి చూశారు. ఈ ఎన్నికల్లో డాక్టర్ సీదిరి అప్పలరాజు 17 వేల ఓట్లకు పైగా ఆమెపై గెలుపొందారు.(ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె మళ్ళీ పోటీ చేస్తున్నారు. అయితే 2019 ఎన్నికల్లో టిడిపి పార్టీ తరఫున పోటీ చేసిన గౌతు శిరిష ఈ అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన, బీజేపీ పార్టీల మద్దతుతో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా టిడిపి ఎన్నికల గుర్తు తో పోటీ చేస్తున్నారు. 2019 ఎన్నికల్లో ఓడిపోయిన గౌతు శిరీష కొంత కాలం పాటు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ నియోజకవర్గంలో అందుబాటులో లేరన్న విమర్శలు పార్టీ శ్రేణుల నుంచి ఉండేవి. ప్రస్తుతం ఏడాది కాలముగా స్థానికంగా పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాలు నడిపిస్తున్నారు. 2021 సంవత్సరంలో జరిగిన సర్పంచ్, ఎంపీటీసీ, ఎన్నికలను జడ్పిటిసి ఎన్నికల్లో పార్టీపరంగా అభ్యర్థులను నిలబెట్ట లేకపోవడంతో టీడీపీ పార్టీ నియోజకవర్గంలో తీవ్ర నష్టాన్ని చవిచూసింది. గ్రామాల్లో కార్యకర్తలు కొరత వెంటాడుతుంది ప్రస్తుతం ఎన్డీఏ కూటమి పార్టీల మద్దతులతో పార్టీ కొత్త క్యాడర్ ను సమీకరిస్తున్న పనిలో నిమగ్నమై పోటీకి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్థిక వనరులు పెద్దగా ఖర్చు చేయలేకపోవడంతో అత్యధిక శాతం ఓట్ల తేడాతో ఓడిపోయారు.ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో కూడా ఆర్థిక వనరులు అధిక ఖర్చు చేస్తేనే వైసిపి అభ్యర్థి డాక్టర్ సీదిరి అప్పలరాజుతో గట్టి పోటీ ఉంటుందని టిడిపి శ్రేణులు బహిరంగంగా అంటుండడం చర్చనీయాంశంగా మారింది. వైసీపీ అభ్యర్థి డాక్టర్ సీదిరి అప్పలరాజు కన్నా గౌతు కుటుంబం ఆర్థికంగా సంపన్నులు, పారిశ్రామిక వేత్తలు కూడా. కాగా నియోజకవర్గం పార్టీలో సీనియర్లకు సమోచితమైన ప్రాధాన్యత కల్పించడం లేదన్న విమర్శలు గౌత శిరీషకు వెంటాడుతూనే ఉన్నాయి.ఏది ఏమైనాప్పటికీ ఆమె భర్త వెంకన్న చౌదరి వ్యవహార శైలి పై పార్టీలో కొంతమంది క్యాడర్ గుర్రు గా ఉన్నప్పటికీ ఆమె తండ్రి మాజీ మంత్రి గౌతు శివాజీ తో పాటు కింజరాపు కుటుంబాలు బాబాయ్ అబ్బాయ్ అచ్చన్నాయుడు, రామ్మోహన్ నాయుడు రాజకీయంగా రక్షణ కవచంగా మారారు. వీరు లేకపోతే ఆమెకు రాజకీయంగా ముళ్లబాట తప్పదని పరిశీలకులు పార్టీ శ్రేణులు అంటున్నాయి. టిడిపి ఒంటరిగా ఇక్కడ పోటీ చేస్తే వైసిపి కి పోటీ ఇచ్చే పరిస్థితులు కనిపించవు. ఎన్డీఏ కూటమి తరఫున ఆమె పోటీ చేస్తుండం బిజెపి, జనసేన ఓట్ల బదలాయింపు పై ఆశలు పెట్టుకోవడంతో గౌతు శిరీష వైసీపీ అభ్యర్థికి గట్టి పోటీ ఇచ్చే పరిస్థితులు ఉన్నాయి.ఈ నియోజకవర్గంలో బిజెపి, జనసేన పార్టీలకు సుమారు 6000 వరకు ఓట్లు ఉన్నాయన్న అంచనా వేస్తున్నారు రాజకీయ పరిశీలకులు. ఈ ఓట్లు టిడిపి అభ్యర్థికి బదులాయింపు జరగడంతో పాటు ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు టిడిపికి పడతాయని భావిస్తున్నారు. కాబట్టి టిడిపి అభ్యర్థి గౌత శిరీష వైసీపీ అభ్యర్థికి గట్టి పోటీ అవకాశాలు ఉన్నట్టు పరిశీలకులు భావిస్తున్నారు.ఇది ఇలా ఉండగా కాంగ్రెస్ అభ్యర్థి గా దివంగత పీసీసీ అధ్యక్షులు మజ్జి తులసీదాస్ తనయుడు మజ్జి త్రినాధ్ బాబు పోటీ చేస్తున్నారు. కాళింగ సామాజిక కులం కు చెందిన వారు కావడం ఈయన కూడా తన ప్రచారం ముమ్మరం చేస్తున్నారు. అయితే ఈయన ఏ పార్టీ ఓట్లు చీల్చుటారోనని రాజకీయ వర్గాలు ఎదురు చూస్తున్నాయి.